

'సమతా కుంభ్-2024' ఆహ్వాన పత్రికను సోమవారం హైదరాబాద్‌లో సిఎం రేవంతరెడ్డికి అందజేస్తున్న చినజీయర్‌స్వామి

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన చినజీయర్‌స్వామి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి19:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్‌స్వామి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లిన చిన్నజీయర్ స్వామి సమతా కుంభ్-2024 పేరుతో నిర్వహించనున్న రామానుజాచార్య 108 దివ్య దేశాల ద్వితీయ బ్రహోత్సవాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు. ఇందుకు సంబంధించిన ఆహ్వాన పత్రికను చిన్నజీయర్‌స్వామి ఆయనకు అందించారు. రామానుజ జీవిత విశేషాలను సిఎం రేవంత్‌కు చినజీయర్ స్వామి వివరించారు.

# 'నామినేటెడ్' తాయిలాలు రెడీ!

>> దరఖాస్తులు స్వీకరించింది. సునీల్ కనుగోల్ బృందాలు, కర్నాటక డిప్యూటీ ముఖ్యమంత్రి ప్రైవేటు ఏజన్సీలు ఇంటిలిజెన్స్ నివేదికలు క్రోడీకరించి అభ్యర్థుల జాబితాను తాత్కాలికంగా టిపిసిసి అధ్యక్షుడురూపొందించుకున్నట్లు తెలిసింది. సునీల్‌కనుగోలు బృందాలు 14 పార్లమెంట్ నియోజకవర్గాలలోని ఏడు అసెంబ్లీ సెగ్మంట్లవారిగా 215 మంది చొప్పున పదిహేను వందల మంది అభిప్రాయాలను స్వీకరించారు. ఈ బృందాలు వివిధ కోణాల నుంచి సమగ్ర సమాచారం సేకరించాయి. రేవంత్‌రెడ్డి పాలనతీరుపై ప్రజలలో నెలకొన్న అభిప్రాయం కూడా స్వీకరించడంతోపాటు నియోజకవర్గాలలో బిజెపి,బిఆర్ఎస్ పార్టీల బలం ఎంత మదింపు చేసినట్లు తెలుస్తోంది. బిఆర్ఎస్ బిజెపి పార్టీల మధ్య పొత్తు కుదిరితే ఆ 2పార్టీలు కలిసి కాంగ్రెస్ గెలుపోటములను ఏమేరకు ప్రభావితం చేస్తాయనే అంశాన్ని కూడా సర్వే అభిప్రాయంతో మదింపు చేసినట్లు తెలిసింది. కాంగ్రెస్ ఆశావాహులే కాకుండా,కాంగ్రెసేతర రాజకీయపార్టీలో ఉండే నాయకులకు ప్రజలలోఉన్న సానుకూలతను కూడా సర్వేలో భాగంగా సేకరించినట్లు ప్రచారం జరుగుతోన్నది.లోక్‌సభ స్థానాలను కనీసం 14 గెలుచుకొని అప్రతిహతంగా నాయకత్వం నిలుపుకోవాలని రేవంత్‌రెడ్డి వ్యూహరచన చేస్తున్నారు. పదేళ్ళు ముఖ్యమంత్రిగా తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పడానికి ఈ రాబోయే లోక్‌సభ ఎన్నికలు ఆయనకు అత్యంత కీలకం కాబోతున్నాయి. బిఆర్ఎస్ నుంచి పార్టీలోకి వచ్చిన వారికి టికెట్లు అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చినా సర్దుకుపోయిన సొంతపార్టీ నేతలు ఎంపి టికెట్ల విషయంలో వెనక్కి తగ్గడంలేదు. అటు బిఆర్ఎస్ బిజెపి నుంచి కొత్తగా వస్తున్న అంగబలం అర్థబలం కలిగిన అభ్యర్థులు వస్తుండటంతో పార్టీలోని నేతలకు మింగుడు పడటంలేదు. అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీలో గత దశాబ్దకాలంగా ప్రతికూల పరిస్థితిలో పనిచేస్తున్న పార్టీనేతలు ఇతర పార్టీలవారికి టికెట్లు ఇచ్చిన,ఉదయ్‌పూర్ డిక్లరేషన్ కాడీ దించివేసినా సర్దుకుపోయిన నాయకగణం ఎంపి టికెట్ల విషయంలో తగ్గడంలేదు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పటేల్ రమేష్ రెడ్డి వంటి వారికి అప్పట్లో ఎంపి టికెట్ ఇస్తామని హామి ఇచ్చి స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో లేకుండా నివారించారు. ఇప్పుడు ఆయనకు టికెట్ ఇచ్చే విషయంలో మళ్ళీ పోటీ తలెత్తుతోన్నది. ఇలాంటి పరిస్థితి అనేక నియోజక వర్గాలలో తలెత్తుతోన్నది. ఎంపి టికెట్లు ఇవ్వలేని వారికి కార్పొరేషన్ పదవులు ఇతర నామినేటెడ్ పదవులు ఇచ్చి బుజ్జగించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యూహరచన చేస్తున్నారు. ఈ వారం రోజుల్లో ఏఐసిసి స్క్రీనింగ్ కమిటీ సమావేశం కూడా జరగబోతున్నది. అభ్యర్థుల ఎంపికకు ఇది చాలా కీలకమైన సమావేశం కావడంతో రేవంత్‌రెడ్డి ఢిల్లీ ప్రయాణం ఆసక్తి లేపుతోన్నది.

## కెసిఆర్ ఢిల్లీ టూర్!

>> నల్లగొండలో జరిగిన బహిరంగ సభలో కూడా పాల్గొన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బిఆర్ఎస్,బిజెపిల మధ్య పొత్తు ఉంటుందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది. ఈ నేపథ్యంలో కెసిఆర్ ఢిల్లీ వెళ్తున్న విషయం రాజకీయ ఊహాగానాలకు ప్రాధాన్యత ఏర్పడింది. అయితే ఢిల్లీలో కెసిఆర్ ఎవరిని కలుస్తున్నారన్న దానిపై చర్చ జరుగుతుంది. ఢిల్లీలో కెసిఆర్ ఎవరితో భేటీ అవుతారన్న దానిపై స్పష్టత రాలేదు. ఏ అజెండా మీద ఢిల్లీకి వెళ్తున్నారన్నది తెలియాల్సి ఉంది. కెసిఆర్ ఢిల్లీ పర్యటనకు సంబంధించి ఒకటి,రెండు రోజుల్లో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. మరోవైపు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తొలి రోజు నుంచి బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతిని బయటపెట్టే పనిలో మునిగిపోయింది. ప్రధానంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై ఫోకస్ పెట్టింది. ఇటీవలే అసెంబ్లీలో ప్రాజెక్టులపై శ్వేతపత్రం కూడా విడుదల చేసి... కెసిఆర్ వైఫల్యాలను ఎండగట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిలో భాగస్వామ్యమైన ఏ ఒక్కరిని వదిలిపెట్టేది లేదంటూ అసెంబ్లీలో సిఎం రేవంత్‌రెడ్డి అన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఒంటరిగా పోటీ చేసి అధికారంలో ఉన్న కాంగ్రెస్‌ను ఓడించడం కష్టమనే అభిప్రాయానికి వచ్చిన మాజీ సిఎం కెసిఆర్ బిజెపితో స్నేహం కోరుకుంటున్నారని సమాచారం. బిఆర్ఎస్ బలానికి బిజెపి క్యాడర్ కూడా తోడు అయితే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో విజయం సాధించవచ్చనే ఆలోచనలో కెసిఆర్ ఉన్నారని తెలుస్తోంది. ఈనేపథ్యంలో కెసిఆర్‌ఢిల్లీ పర్యటనపై రాజకీయ వర్గాల్లో హాట్ టాపిగ్ మారింది. పొత్తు కోసం ఢిల్లీ వెళ్తున్నారా? లేదంటే కాళేశ్వరం ప్రాజెక్టులో తమను తప్పించమని కేంద్ర ప్రభుత్వ పెద్దల వద్ద విజ్ఞప్తి చేయడానికా అనే దానిపై ప్రచారం జోరుగా సాగుతోంది.

## మళ్లీ అధికారం పక్కా

>> నాయకులు,ప్రజలు యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. తెలంగాణలో యాత్రతో పాటు బహిరంగ సభలు,రోడ్డు షోలతో ప్రజల్లో తిరుగుతామని ఆయన తెలియజేశారు. సంకల్ప యాత్రతో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మరో సారి తెలంగాణ ప్రజలు ఆశీస్సులు ఇవ్వాలని కోరుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఈటెల రాజేందర్,క్రిష్ణాయాదవ్,మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్,ఎమ్మెల్యే వెంకట రమణరెడ్డి,భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షులు సంరెడ్డి సురేందర్‌రెడ్డి,పాతబస్తీ బిజెపి నాయకులు పలువురు పాల్గొన్నారు.

# 'బుంగ'లతో బేజారు?

>> క్యూసెక్కులు శనివారం నుంచి వదిలి ఆదివారం వరకు ఖాళీ చేశారు. బ్యారేజిలో నీటిని నింపిన తరువాత తొలిసారి పూర్తిగా కిందికి వదలడం జరిగింది. అన్నారం బ్యారేజి గేట్ 28,గేట్38,గేట్34వద్ద నాలుగు పర్యాయాలు అనే చోట్ల బుంగలు పడ్డాయి. సెకాంట్‌పైల్ కు బుంగలు పడి నీరు ఉబికిరావడంతో వాటి నాణ్యతను పరిశీలించడానికి జాతీయ ఆనకట్టల భద్రత ప్రాధికారసంస్థ (ఎన్‌డిఎస్ఏ) నిర్ణయించింది. డ్యామ్ నుంచి పూర్తిగా నీరు ఖాళీకావడంతో సోమవారం వాటిని పరిశీలించాలనుకున్నారు. అయితే బ్యారేజి ఎగువన 30 వెంట్స్‌వద్ద పెద్ద ఎత్తున ఇసుక మేటలు ఉన్నాయి. దిగువభాగంలో సెకాంట్‌పైల్ పరిశీలన చేపట్టాలంటే ఇసుకను పూర్తిగా తొలగించాల్సి వుంటుంది. ఎగువన గేట్లవద్ద రాఫ్ట్‌కు దాదాపు సమాంతరంగా ఇసుకమేటలు వున్నాయి. ఇది ఇలా వుండగా కొత్తగా మరొక బుంగపడి ఆదివారరం సాయంత్రం నీటి ఊటకూడా పెరిగింది. ఎగువన సీపేజి వచ్చే ప్రదేశం తెలుసుకొనాలని ఎన్‌డిఎస్ఏ అధికారులు మంగళవారం సరస్వతి బ్యారేజికి రానున్నారని సరస్వతి బ్యారేజి ఇంజనీర్లు తెలిపారు. గత ఏడాది వేరువేరుగా నాలుగు చోట్ల బుంగలుపడతే పియు గ్రౌటింగ్ తో అరికట్టారు. గేట్‌నెంబర్ 28,38 వద్ద బుంగలనుంచి నీటి వూట రావడంఆగిన గేట్ నెంబర్ 34నుంచి మళ్ళీ కొత్తగా గ్రౌంటింగ్ చేసినా ఊట రావడం మొదలైంది. దీనితో 66 క్రెస్ట్ గేట్లు ఉండగా పది గేట్లు ఎత్తి నీటినికి కిందికి వదిలారు.

**అప్రమత్తతగా లేని అధికారులు... ప్రభుత్వ బాధ్యతా రాహిత్యం..**

కాళేశ్వరం ప్రాజెక్టుతో గత పాలకుల అవినీతి అసమర్థత బయటపడినా నేటి ప్రభుత్వం బాధ్యతా రాహిత్యం అప్రమత్తలేని అధికారగణం కారణంగా మేడిగడ్డ బ్యారేజి మరింత శిథిలమవుతోన్నది. అన్నారం బ్యారేజ్ నుంచి వస్తున్న వరద నీరు ఎగువ ఉన్న మహారాష్ట్రలోని ప్రాణహితనది నుంచి మొత్తం 19430 వేల కూసెక్కుల వరద మేడిగడ్డ బ్యారేజివైపు వస్తున్నది. దీనితో మేడిగడ్డ బ్యారేజిలోని మొత్తం 85 గేట్లకుగాను ప్రస్తుతం 59 ఎత్తి అంతే మొత్తం లో దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.ఆదివారం అన్నారం నుంచి వచ్చే వరద నీటిని కుంగిన పియర్స్‌వైపు డైవర్షన్ చేసి పంపడం ఆశ్చర్యం కలిగిస్తున్నది. బ్యారేజి 22వ పిల్లర్ వరకు వరద నీరు వెళ్ళకుండా అక్టోబర్ 21నుంచి మట్టిరహదారి వేసి వాటర్ పంపింగ్ మోటార్లతో దారి మళ్ళించేవారు. అయితే కొత్తగా దెబ్బతిన్న ప్రాంతం నుంచి వరద నీటిని పంపిస్తుండటంతో అనేక అనుమానాలు ప్రజలకు వ్యక్తపరుస్తున్నారు. రాజకీయాలకోసం బ్యారేజిలతో ఆడుకుంటున్నారని ఫలితంగా నీటి కటకట ఏర్పడే అవకాశం ఉందని వారు ఆవేదన చెందుతున్నారు.ఏదో బ్లాక్‌వైపు నీరు ఉద్దేశ్యపూర్వకంగా తరలిచడం తగదని ఆప్రాంతవాసులు అంటున్నారు. మేడిగడ్డ బ్యారేజి నిర్మాణంలో గత పాలకులు చేసిన ఘోరమైన తప్పిదం కంటే అనంతరం చేసే రాజకీయాలు కూడా తెలంగాణ ప్రజలకు శాపాలుగా చరిత్రలో మిగిలిపోతాయని వారు ఆవేదన చెందుతున్నారు.

**ఎల్ అండ్ టి సంస్థపై రెవెన్యూ రికవరి యాక్ట్, బ్లాక్ లిస్ట్ అస్త్రాలు**

కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ బ్యారేజి నిర్మాణంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోపాటు రిపేర్లు చేయకుండా తప్పించుకోవాలని చూస్తున్న ఎల్ అండ్ టి సంస్థచుట్టు ఉచ్చు బిగుసుకుంటున్నది. మేడగడ్డ బ్యారేజిలో కుంగిన ప్రాంతంను పునరుద్దరణ చేయకపోతే ఆ సంస్థను బ్లాక్‌లిస్టులో పెట్టాడానికి చట్టపరమైన అంశాలనుఅన్వేషిస్తున్నది.ఎల్అండ్‌టి సంస్థ పొందినబిల్లులు తిరిగిఖజానాకు రాబట్టుకోవడానికి రెవెన్యూ రికవరి చట్టం కూడా ప్రయోగించేందుకు సన్నాహాలు చేపడుతున్నారు.మేడిగడ్డ బ్యారేజి రిపేర్లవిషయంలో మొదటినుంచి ఎల్అండ్ టి సంస్థ మొండిగానే వ్యవహరిస్తున్నది. 2019లో తొలిసారి శిథిలమైనప్పుడు కూడా తన బాధ్యతను విస్మరించింది. కాపర్‌డ్యామ్ వ్యర్థాలను తొలగించలేదు.



లాస్‌ఏంజెల్స్‌లో సోమవారం మెగాస్టార్ చిరంజీవిని సత్కరిస్తున్న ఎన్ఆర్ఐలు

# 563 గ్రూప్-1 పోస్టులకు నోటిఫికేషన్

>> అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అలా చేసిన తరువాత వారికి కమిషన్ ఒక యూనిక్ ఐడీ నంబర్‌ను జారీ చేస్తుంది. ఆ యూనిక్ ఐడీ నంబర్ ద్వారా గ్రూప్-1 పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. మొత్తం 18 శాఖల్లో 563 గ్రూప్-1 పోస్టులు ఉన్నట్టు టీఎస్‌పీఎస్‌సీ ప్రకటించింది. వాటికి దరఖాస్తు చేసుకోవడానికి ఏదైనా డిగ్రీ పూర్తయిన వారు 18 నుంచి 46 సంవత్సరాల మధ్య వారు ఎక్కువ పోస్టులకు కొన్ని పోస్టులకు 21 నుంచి 35 సంవత్సరాల వరకు.. మరికొన్ని పోసుట్లకు 18 నుంచి 35 సంవత్సరాల వరకు వయోపరిమితిని విధించారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఈ నెల 23 నుంచి మార్చి 14 వరకు సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించానున్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఎడిట్ ఆప్షన్‌ను మార్చి 23 నుంచి మార్చి 27 వరకు అవకాశం కల్పించారు. పరీక్షకు వారం రోజుల ముందు నుంచి అభ్యర్థులు తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. పరీక్షకు 4 గంటల ముందు వరకు అభ్యర్థులు తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ప్రిలిమినరీ పరీక్షను ఆబ్జెక్టివ్ టైప్‌లో మే, జూన్ నెలల్లో నిర్వహించాలని నిర్ణయించారు. ప్రిలిమినరీ పరీక్షను ఓఎంఆర్ విధానంలో ఆఫ్‌లైన్ లేదా ఆన్‌లైన్‌లో నిర్వహించాలనేది కమిషన్ నిర్ణయం మేరకు ఉంటుందని టీఎస్‌పీఎస్‌సీ నోటిఫికేషన్‌లో పేర్కొంది. మెయిన్ పరీక్షను వ్యాసరూపంలో సెప్టెంబర్, అక్టోబర్‌లో నిర్వహించాలని నిర్ణయించింది. ఇది కూడా ఆఫ్‌లైన్‌లోనా, ఆన్‌లైన్‌లోనా అనేది కూడా కమిషన్ నిర్ణయిస్తుందని స్పష్టం చేస్తుంది.

**పోస్టులు, వయోపరిమితి వివరాలు..**

డిప్యూటీ కలెక్టర్ పోస్టులు 45 ఉండగా.. వయోపరిమితి 18 నుంచి 46 సంవత్సరాలు. డీఎస్పీ పోస్టులు 115 ఉండగా.. వయోపరిమితి 21 నుంచి 35 సంవత్సరాలు. సీటీవో పోస్టులు 48 ఉండగా.. వయోపరిమితి 18 నుంచి 46 సంవత్సరాలు. ఆర్‌టీవో పోస్టులు 4 ఉండగా.. వయోపరిమితి 21 నుంచి 46 సంవత్సరాలు. జిల్లా పంచాయతీ అధికారి పోస్టులు 7 ఉండగా.. వయో పరిమితి 18 నుంచి 46 సంవత్సరాలు. జిల్లా రిజిస్ట్రార్ పోస్టులు 6 ఉండగా.. వయో పరిమితి 18 నుంచి 46 సంవత్సరాలు. జైళ్ల శాఖలో డీఎస్పీ పోస్టులు 5 ఉండగా.. వయో పరిమితి 18 నుంచి 35 సంవత్సరాలు. సహాయ కార్మిక అధికారి పోస్టులు 8 ఉండగా.. వయో పరిమితి 18 నుంచి 35 సంవత్సరాలు. అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పోస్టులు 30 ఉండగా.. వయో పరిమితి 21 నుంచి 35 సంవత్సరాలు. గ్రేడ్-2 మున్సిపల్ కమిషనర్ పోస్టులు 41 ఉండగా.. వయో పరిమితి 18 నుంచి 46 సంవత్సరాలు.

సాంఘిక సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు, జిల్లా అధికారులు 3 పోస్టులు ఉండగా.. వయో పరిమితి 18 నుంచి 46 సంవత్సరాలు. జిల్లా బీసీ సంక్షేమ అధికారి పోస్టులు 5 ఉండగా.. వయో పరిమితి 18 నుంచి 46 ఏళ్లు. జిల్లా గిరిజన సంక్షేమ అధికారి పోస్టులు రెండు ఉండగా.. వయో పరిమితి 18 నుంచి 46 సంవత్సరాలు. జిల్లా ఉపాధి కల్పన అధికారి పోస్టులు 5 ఉండగా.. వయో పరిమితి 18 నుంచి 46. ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పోస్టులు 20 ఉండగా.. వయో పరిమితి 18 నుంచి 46 సంవత్సరాలు. అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ పోస్టులు 38 ఉండగా.. వయో పరిమితి 18 నుంచి 46 సంవత్సరాలు. అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ పోస్టులు 41 పోస్టులు ఉండగా.. వయో పరిమితి 18 నుంచి 46 సంవత్సరాలు. ఎంపీడీవోలు 140 పోస్టులు ఉండగా.. వయో పరిమితి 18 నుంచి 46 ఏళ్లు. మొత్తం 18 శాఖల నుంచి 563 గ్రూప్-1 పోస్టులకు టీఎస్‌పీఎస్‌సీ నోటిఫికేషన్‌ను జారీ చేసింది.

# జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం

>> అంబులెన్స్‌లో జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో ఒకరి కాలు తెగిపడిపోవడం, ఒకరి నడుము పూర్తిగా విరిగిపోవడం , ఒకరి చేయి విరిగిపోవడంతో రహదారి పూర్తిగా రక్తసిక్తం అయింది. మృతులు పాపన్నపేట మండలం బాచారం గ్రామానికి చెందిన గడ్డం ప్రభాకర్(29),భీమయ్య(28), అల్లాదుర్గం శ్రీకాంత్(25)లు ఉన్నారు. గాయపడిన మాస్ అనే వ్యక్తిని జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన ప్రభాకర్‌కు భార్య ఇద్దరు పిల్లలున్నారు. వీరంతా డాకుర్ గ్రామంలో జరిగిన ఎంగెజ్‌మెంట్ కార్యక్రమానికి హాజరై బాచారం తిరుగు ప్రయాణంలో ప్రమాదానికి గురయ్యారు. ఘటన స్థలానికి అల్గాదుర్గం సిఐ రేణుక రెడ్డి,ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డిలు చేరుకొని జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# మంత్రి కొండా సురేఖకు డెంగ్యూ జ్వరం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి19:** అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొంటున్న సమయంలో మంత్రి జ్వరం బారిన పడ్డారు. దీంతో తన మంత్రిత్వ శాఖల పరిధిలోని కార్యక్రమాలను ఇంటి నుంచే పర్యవేక్షిస్తూ వస్తున్నారు. ఐదు రోజులుగా జ్వరం తగ్గకపోవడంతో డాక్టర్లు పలు వైద్య పరీక్షలు చేసి డెంగ్యూ పాజిటీవ్‌గా నిర్ధారించారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స తీసుకుంటూ రోజువారి కార్యక్రమాలను మంత్రి పర్యవేక్షిస్తున్నారు. మేడారం జాతర పనుల పురోగతిని,ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## వారం - వర్జ్యం

తేది:20-02-2024, మంగళవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
ఏకాదశి ఉ.9.56, ఆరుద్ర మ.12.12
వ.రా.1.14-2.59, దు.ఉ.9.00-9.46
2) రా.10.57-11.43, శతభిష కార్తె
శుభసమయం ఉ.7.30-8.15
రాహుకాలం-మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** అంతరంగిక చర్చలు జరిగేచోట కొత్త వారికి ప్రవేశం కల్పించకండి. వాహన యోగం.

**వృషభం:** వ్యాపారస్తులు మెలకువతో వ్యవహరించడం మంచిది. ధనమును బాగా ఖర్చు చేస్తారు.

**మిథునం:** దరఖాస్తులను పంపేటప్పుడు ఒకటికి రెండు మార్లు పరిశీలించుకోండి.

**కర్కాటకం:** దూరంగా ఉన్న ఆత్మీయులతో సంభాషణలు సాగిస్తారు. రుణాలు తీరుస్తారు.

**సింహం:** ఆశ్చర్యకరమైన సంఘటనలు చోటు చేసుకుంటాయి. విదేశీ వస్తువులు ఆకర్షిస్తాయి.

**కన్య:** పనులు నిదానంగా సాగినప్పటికీ చెప్పుకోదగిన ఒడిదుడుకులు ఏర్పడవు.

**తుల:** మీ పై వ్యతిరేక ప్రచారం చేస్తున్న వారితో ముఖాముఖి చర్చలు సాగిస్తారు. ధనలాభం.

**వృశ్చికం:** సహోద్యోగులు లేక ఆప్తులు అపార్థం చేసుకునే సూచనలున్నాయి. ధనలాభం.

**ధనుస్సు:** ఆర్థికపరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. కీలకమైన పత్రాలు చేతికందుతాయి.

**మకరం:** వృత్తి, ఉద్యోగ వ్యాపారాలలో మార్పులు గోచరిస్తున్నాయి. వస్తులాభం.

**కుంభం:** ఉన్నతాధికారుల మెప్పును పొందుతారు. జీవితభాగస్వామి సలహాలను పాటిస్తారు.

**మీనం:** మీరు ఆశించిన విధంగా పనులను చక్కబరచుకోగలుగుతారు. శుభకార్యాల ప్రస్తావన.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కొం, హైదరాబాద్

# తేలని చర్చలు

>> ఎటువంటి సయోధ్య కనిపించలేదు. నాలుగు దఫాలుగా రైతు సంఘాలతో కేంద్ర ప్రభుత్వం తరపున చర్చలు జరిపారు. సోమవారం ఛండీగడ్‌లో రైతు సంఘాలతో కేంద్ర మంత్రులు అర్జున్ ముండా, పీయూష్‌గోయల్, నిత్యానందరాయ్‌లు పాల్గొని చర్చించారు. అయినా రైతులు తమ పట్టు వీడలేదు. అయితే ఈ ఆందోళనల్లో రైతులు అనేక డిమాండ్లు చేస్తున్నప్పటికీ ప్రధానంగా కనీస మద్దతు ధరపై చట్టబద్ధత కల్పిచడమేనని చెబుతున్నారు. దీనిపై ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాల ఎదుట పెట్టింది. దీనిపై సోమవారం చర్చించారు. ఈ క్రమంలో ఛలో ఢిల్లీని తాత్కాలికంగా వాయిదా వేసుకోవడం, రైతు సంఘాల డిమాండ్లపై కొంత సమయం కావాలని కేంద్ర ప్రభుత్వం కోరినా అందుకు రైతు సంఘాలు అంగీకరించలేదు. కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు భవిష్యత్ కార్యాచరణను ప్రకటించారు. అధికారపార్టీ నేతలు, మంత్రుల ఇండ్ల ముట్టడికి పిలుపునిచ్చాయి. ఆదివారం రాత్రి 8.15 గంటలకు మొదలైన రైతు సంఘాల నేతలతో కేంద్ర మంత్రుల నాల్గో సమావేశం సుదీర్ఘంగా కొనసాగి సోమవారం తెల్లవారు జామున ఒంటిగంట వరకు కొనసాగాయి. వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధర కీలక డిమాండ్‌గా రైతులు చేస్తున్న ఆందోళనలో భాగంగా నాలుగో విడత చర్చలు సుదీర్ఘంగా జరిగాయి. ఈ చర్చల్లో రైతు సంఘాలకు చెందిన నేతలతోపాటు పంజాబ్ సీఎం భగవంత్‌మాన్ సింగ్ కూడా పాల్గొన్నారు. సెక్టార్ 26లోని మహాత్మాగాంధీ స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో ఐదు గంటలకుపైగా ఈ సమావేశం కొనసాగింది.

## మూసీని బాగు చేద్దాం

>> మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు-2024 ద్వారా మూసీ ప్రక్షాళన చేస్తామని వివరించారు. మూసీ ఒటే ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి నుంచి దాన్ని పునర్జీవింప చేయడానికి వడివడిగా అడుగుల వేస్తున్నట్లు తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి,ఇతర అధికారులు ఇటీవల లండన్ పర్యటనలో థేమ్స్ నది నిర్వహణ తీరును పరిశీలించారు. ఏమాత్రం కాలుష్యం లేకుండా థేమ్స్‌నది లండన్ నగరం మధ్య నుంచి ప్రవహిస్తున్న తరహాలోనే మూసీ రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి పరిచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ మేరకు ఇటీవల హైదరాబాద్ వచ్చిన బ్రిటీష్ హైకమిషనర్ అలెక్స్ ఎల్లీస్,నీతి అయోగ్ వైస్ చైర్మన్ సుమన్ బెర్రీలతో ప్రభుత్వం చర్చలు జరిపింది.

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:19/02/24

| DAY - SINGAM SERIES Dr No:227 | DAY - KUIL SERIES Dr No:227 |
|---|---|
| 1st Prize Rs.100000/- 234959 | 1st Prize Rs.100000/- 947156 |
| 2nd Prize Rs.7000/- 90321 | 2nd Prize Rs.7000/- 30184 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08648 19661 21018 22215 46470 | 06127 06988 14562 28656 29046 |
| 48822 51656 57499 60209 86111 | 38481 49189 49702 52396 72754 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2393 3094 4360 5380 6001 6616 7432 | 0044 0114 0402 0852 1754 2655 4069 |
| 8377 9301 9828 | 4654 7338 7974 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1852 2402 3762 4203 5386 6004 6303 | 1421 1517 2040 3189 4432 4727 5264 |
| 6505 6876 9777 | 5973 7079 8992 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0153 1273 2444 3869 5317 6846 8140 | 0035 1446 2668 3976 5369 6859 9029 |
| 0271 1361 2445 3916 5440 7087 8404 | 0097 1543 2711 3992 5599 6947 9068 |
| 0343 1493 2678 3940 5528 7165 8420 | 0128 1589 2787 4057 5714 7566 9121 |
| 0447 1525 2806 4228 5534 7182 8778 | 0227 1878 2859 4111 5742 7712 9220 |
| 0578 1599 2950 4308 5600 7215 8813 | 0244 1885 3111 4139 5960 7769 9238 |
| 0590 1613 3114 4343 5708 7317 9060 | 0282 1931 3179 4237 6120 7887 9323 |
| 0598 1738 3180 4405 5750 7334 9210 | 0413 1943 3208 4260 6325 7957 9327 |
| 0655 1854 3204 4407 6069 7502 9315 | 0438 2007 3315 4366 6347 8163 9379 |
| 0822 1962 3369 4585 6097 7601 9553 | 0628 2231 3349 4381 6391 8312 9382 |
| 0897 2193 3436 4608 6135 7607 9681 | 0780 2268 3374 4561 6460 8392 9861 |
| 0945 2209 3531 4706 6379 7662 | 1164 2339 3404 4953 6488 8471 |
| 0970 2284 3562 4821 6424 7953 | 1190 2348 3633 5090 6494 8477 |
| 1068 2309 3620 4954 6538 7954 | 1281 2565 3850 5176 6526 8784 |
| 1142 2417 3662 5008 6544 7982 | 1393 2659 3872 5305 6607 8819 |
| 1253 2436 3819 5313 6603 8023 | 1396 2665 3971 5332 6685 9004 |

### ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:19/02/24

| DAY - ROSA SERIES Dr No:227 | DAY - DEAR SERIES Dr No:227 |
|---|---|
| 1st Prize Rs.100000/- 324705 | 1st Prize Rs.100000/- 155850 |
| 2nd Prize Rs.7000/- 64681 | 2nd Prize Rs.7000/- 04634 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01066 17254 23540 26471 35946 | 14415 19512 27922 37776 57296 |
| 40656 45335 55601 67779 88706 | 62642 66169 78737 78976 87012 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1170 1988 2512 2769 6653 7744 8097 | 1598 3374 3947 4054 4387 5156 5836 |
| 8185 8263 9978 | 6162 7070 7166 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0077 1706 3284 3834 5228 5435 5739 | 0094 0097 0594 1035 1269 3049 3739 |
| 6985 7407 8607 | 5794 8187 9558 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0022 1004 2866 4277 6179 7572 8844 | 0029 1444 2969 4282 5706 7026 8641 |
| 0056 1036 3066 4347 6189 7824 8882 | 0065 1477 3109 4296 5723 7158 8756 |
| 0105 1125 3072 4524 6257 7847 8962 | 0096 1494 3164 4306 5980 7351 8952 |
| 0120 1264 3140 5001 6490 8038 8990 | 0467 1615 3537 4766 6183 7396 9008 |
| 0193 1624 3181 5057 6755 8163 9082 | 0675 1664 3607 4776 6230 7574 9129 |
| 0328 1702 3194 5220 6768 8232 9229 | 0794 2112 3667 5036 6301 7841 9177 |
| 0375 1864 3462 5292 6776 8358 9398 | 0890 2124 3698 5193 6311 7885 9260 |
| 0376 2002 3500 5318 6819 8406 9472 | 1092 2168 3720 5271 6386 7900 9517 |
| 0414 2218 3620 5352 6955 8452 9511 | 1154 2300 3770 5361 6506 7961 9566 |
| 0645 2293 3731 5392 7004 8587 9824 | 1172 2306 3847 5479 6641 8039 9845 |
| 0737 2384 3922 5635 7043 8613 | 1300 2436 3864 5499 6701 8081 |
| 0903 2398 4028 5802 7063 8640 | 1362 2493 4056 5547 6718 8397 |
| 0941 2579 4076 5821 7093 8696 | 1375 2645 4075 5589 6793 8536 |
| 0952 2622 4085 5933 7379 8743 | 1393 2688 4087 5630 6862 8563 |
| 1002 2812 4268 6038 7421 8802 | 1415 2873 4108 5657 6967 8575 |

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:19/02/24

| DAY - THANGAM SERIES Dr No:227 | DAY - VAIRAM SERIES Dr No:86 |
|---|---|
| 1st Prize Rs.100000/- 519160 | 1st Prize Rs.50000/- 647466 |
| 2nd Prize Rs.7000/- 11334 | 2nd Prize Rs.7000/- 00508 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02575 03055 23849 30009 38495 | 04370 28754 34232 34952 44417 |
| 54348 66926 79735 80444 85274 | 67825 69716 84102 84365 87823 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0198 3213 3266 5470 5790 6765 7090 | 0910 1123 1939 2218 3679 5286 6551 |
| 7815 9251 9472 | 6690 7314 8586 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1447 1449 3066 3462 3622 4343 5362 | 0186 0401 1008 2525 2735 4203 5024 |
| 8160 9105 9682 | 5402 6703 9862 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0024 0860 2274 4284 5609 7185 8826 | 0090 1129 3104 5457 6528 7772 9111 |
| 0129 0943 2536 4301 5724 7274 8881 | 0205 1282 3629 5514 6542 7880 9119 |
| 0152 1045 2782 4311 5754 7305 8940 | 0213 1483 3638 5539 6723 7939 9262 |
| 0202 1157 2884 4524 5784 7756 8991 | 0267 1580 3698 5587 6851 7958 9271 |
| 0225 1286 2964 4601 5974 7853 9211 | 0346 1629 3717 5667 6998 8096 9317 |
| 0245 1308 3016 4629 6119 7991 9474 | 0388 1940 3770 5695 7076 8272 9726 |
| 0341 1328 3201 4649 6138 8008 9495 | 0391 1981 3964 5731 7081 8422 9730 |
| 0357 1554 3331 5073 6395 8072 9554 | 0554 2192 4046 5740 7142 8504 9824 |
| 0368 1582 3337 5114 6467 8260 9674 | 0635 2241 4572 5913 7198 8623 9902 |
| 0465 1757 3345 5127 6695 8374 9988 | 0639 2242 4630 5932 7392 8633 9913 |
| 0503 1893 3407 5285 6813 8411 | 0683 2355 4713 6115 7512 8734 |
| 0509 1914 3800 5289 6990 8449 | 0691 2431 4743 6181 7652 8845 |
| 0550 2151 3831 5407 7058 8459 | 0856 2462 4851 6277 7730 8872 |
| 0564 2176 3981 5442 7093 8703 | 0874 2747 5283 6378 7734 8886 |
| 0845 2209 4143 5564 7160 8706 | 1023 2825 5308 6512 7753 8909 |

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:19/02/24

| DAY - NALLANERAM SERIES Dr No:227 | DAY - MANI SERIES Dr No:86 |
|---|---|
| 1st Prize Rs.50000/- 833862 | 1st Prize Rs.50000/- 782938 |
| 2nd Prize Rs.7000/- 39314 | 2nd Prize Rs.7000/- 54574 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00181 07309 16942 22007 23868 | 02617 02974 21038 33936 56558 |
| 31570 51257 77598 82540 98259 | 57011 71533 81526 98510 99894 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1170 2654 3115 3283 5160 5332 6191 | 0307 1356 1626 2529 2565 2730 5195 |
| 8531 9874 9930 | 5624 8642 9347 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2604 2996 4365 4844 6100 6425 6922 | 0356 1761 3124 3477 4771 5392 6829 |
| 7738 7936 9766 | 7890 9158 9215 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0013 1980 3110 4665 6255 7907 8921 | 0152 1628 2922 4059 5235 7520 8800 |
| 0025 2042 3170 4784 6399 7935 9020 | 0493 2060 3107 4328 5310 7542 8888 |
| 0187 2225 3443 4985 6574 8033 9068 | 0507 2098 3110 4335 5657 7621 8934 |
| 0291 2245 3524 5012 6602 8145 9211 | 0592 2151 3147 4498 5688 7628 9123 |
| 0433 2246 3580 5156 6614 8159 9255 | 0676 2164 3170 4502 5784 7657 9425 |
| 0489 2309 3854 5227 6902 8331 9442 | 0740 2232 3246 4560 5823 7763 9467 |
| 0558 2372 3901 5320 6992 8350 9475 | 0747 2371 3278 4742 6105 7800 9584 |
| 0657 2445 4011 5377 7112 8368 9567 | 0796 2419 3415 4845 6125 7958 9684 |
| 0693 2523 4226 5478 7172 8373 9666 | 0818 2559 3581 4916 6264 8062 9815 |
| 0769 2620 4235 5605 7275 8392 9923 | 0986 2579 3657 4966 6363 8093 9858 |
| 0974 2774 4238 5632 7385 8433 | 1050 2626 3666 4988 6396 8155 |
| 1402 2819 4248 5918 7473 8466 | 1097 2632 3675 4991 6515 8192 |
| 1450 2838 4270 5980 7482 8702 | 1186 2725 3723 5032 6663 8376 |
| 1536 2954 4378 5991 7801 8775 | 1354 2787 3836 5084 7341 8495 |
| 1836 3034 4565 6237 7895 8783 | 1355 2873 3928 5155 7430 8504 |

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:19/02/24

| DAY - KUMARAN SERIES Dr No:227 | DAY - VISHNU SERIES Dr No:227 |
|---|---|
| 1st Prize Rs.50000/- 474808 | 1st Prize Rs.50000/- 158985 |
| 2nd Prize Rs.7000/- 59263 | 2nd Prize Rs.7000/- 45545 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18184 33185 38208 54717 61608 | 30150 30467 42527 47482 54130 |
| 64459 65799 75972 84711 96073 | 67790 82836 84153 93345 98923 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2274 3392 3959 4756 4784 5139 5157 | 0263 1787 2443 2609 5804 7522 8747 |
| 5290 6480 9732 | 9492 9769 9935 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0049 1288 3631 4324 4665 5327 6561 | 0093 1319 1821 2938 3056 4816 7085 |
| 6934 8877 9456 | 7286 7700 8742 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0364 1804 2837 3911 6184 7836 8868 | 0020 1508 3046 4523 6432 7464 8847 |
| 0396 1827 3022 4069 6237 7962 8894 | 0362 1510 3152 4642 6467 7519 9238 |
| 0527 1871 3038 4434 6267 8135 8928 | 0452 1572 3206 4648 6562 7535 9402 |
| 0531 1917 3066 4780 6479 8136 8988 | 0587 1721 3251 4714 6601 7862 9416 |
| 0746 1947 3097 4791 6555 8195 9092 | 0916 1724 3399 5016 6697 7929 9593 |
| 0837 2183 3160 4925 6589 8226 9190 | 0956 1891 3447 5093 6779 7990 9658 |
| 0838 2275 3241 4982 6608 8306 9206 | 0974 2124 3500 5202 6859 8004 9725 |
| 1018 2342 3297 5009 6942 8345 9291 | 1058 2140 3637 5382 6882 8011 9825 |
| 1107 2361 3312 5242 6982 8349 9639 | 1084 2262 3790 5407 6913 8028 9915 |
| 1146 2380 3387 5530 7103 8428 9843 | 1121 2392 3833 5608 7010 8092 9925 |
| 1223 2477 3576 5656 7105 8453 | 1241 2512 3975 5775 7068 8270 |
| 1296 2570 3584 5990 7208 8471 | 1292 2655 4085 5789 7070 8299 |
| 1417 2631 3599 6017 7382 8676 | 1293 2758 4298 5790 7197 8365 |
| 1568 2666 3762 6121 7415 8735 | 1317 2827 4321 5955 7203 8424 |
| 1663 2702 3861 6181 7771 8861 | 1422 2991 4348 6025 7260 8710 |

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:19/02/24

| DAY - SWARNALAXMI SERIES Dr No:227 | DAY - LION SERIES Dr No:86 |
|---|---|
| 1st Prize Rs.50000/- 948265 | 1st Prize Rs.50000/- 647274 |
| 2nd Prize Rs.7000/- 72181 | 2nd Prize Rs.7000/- 93769 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15311 15949 26211 37206 48967 | 14311 25335 25750 36238 36966 |
| 59155 61490 72504 83516 94416 | 47576 58387 69137 71840 82938 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0896 2615 4210 4732 4831 4907 5353 | 1349 2460 3727 4321 5204 6361 7642 |
| 7131 8212 8411 | 8347 9384 9995 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0780 1332 1535 3357 4553 6575 7523 | 0341 1628 1811 2189 2393 4407 4461 |
| 8959 9161 9281 | 6212 7429 9641 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0046 1705 3232 4306 5698 7389 9175 | 0024 1250 2138 4261 5135 6702 8581 |
| 0358 1752 3372 4451 5752 7508 9231 | 0117 1267 2281 4269 5200 6745 8640 |
| 0410 1962 3409 4504 5884 7571 9300 | 0174 1465 2322 4274 5217 6752 8749 |
| 0422 2269 3443 4659 6067 7674 9525 | 0210 1504 2398 4344 5435 6800 9035 |
| 0577 2307 3569 4737 6102 7731 9533 | 0215 1514 2564 4452 5463 6803 9097 |
| 0587 2316 3651 5009 6114 7984 9550 | 0233 1627 2575 4515 5798 6884 9160 |
| 0642 2395 3661 5064 6212 8103 9794 | 0269 1684 2596 4684 5981 6987 9202 |
| 0652 2566 3696 5214 6347 8113 9849 | 0329 1708 3130 4785 6062 7172 9952 |
| 0768 2658 3831 5263 6599 8392 9873 | 0624 1758 3243 4813 6252 7547 9958 |
| 0916 2784 4005 5337 6700 8440 9956 | 0737 1847 3325 4855 6265 7830 9973 |
| 1115 2976 4027 5407 6702 8576 | 0745 1902 3582 4871 6297 7877 |
| 1264 2981 4074 5421 6799 8845 | 0787 2052 3709 5050 6519 8153 |
| 1305 3038 4180 5438 6944 8887 | 0980 2073 3900 5073 6554 8162 |
| 1428 3180 4181 5482 7143 8937 | 1064 2083 4035 5108 6562 8215 |
| 1617 3221 4214 5643 7290 9001 | 1076 2107 4212 5120 6664 8259 |

ఆదివారం ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
వరంగల్ : fb.com/vaartha
Published from Warangal, Karimnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
20-2-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 20 పేజీలు: 10+4 వెల: 6.50

అమెరికాలో కాల్పులు.. ఒకరి మృతి, ఐదుగురికి గాయాలు 5లో

శివబాలకృష్ణ గోల్‌మాల్‌కేసు: ముగ్గురు బినామీల విచారణ పూర్తి 7లో



## ప్రపంచంలో 80% మంది దోమ బాధితులే
### ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడి

**వాషింగ్టన్, ఫిబ్రవరి 19:** మలేరియాను వ్యాప్తి చేసే అనాఫిలిస్ దోమల నివారణకు ఎక్కువగా ఉపయోగించే ఇండోర్ పెస్టిసైడ్ స్ప్రయింగ్ (ఐఆర్ఎస్) గురించి ప్రపంచ ఆరోగ్య సంస్థ కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. దీని ప్రకారం పిచికారీ చేయడం వల్ల ఇతర వ్యాధులను వ్యాప్తి చేసే కీటకాలను కూడా నివారించవచ్చని పేర్కొంది. ప్రపంచ జనాభాలో 80 శాతం మంది దోమల ద్వారా సంక్రమించే వ్యాధుల ప్రమాదంలో ఉన్నారు. ఈ వ్యాధుల నియంత్రణలో ఐఆర్ఎస్ చాలా ప్రభావవంతంగా ఉంటుందని డబ్ల్యుహెచ్ఒ తాజా మార్గదర్శకాల్లో వివరించారు. 'దోమలు, ఈగలు, కీటకాలు ఇతర పర్నా జీవులు.. వైరస్‌లు, బ్యాక్టీరియాలను వ్యాపింపజేస్తాయి. దీని కారణంగా ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలు వ్యాధి బారిన పడుతున్నారు.. ఈ ప్రమాదకరమైన అంటువ్యాధులలో మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, ఎల్లో ఫీవర్, జికా వైరస్, లీష్మానియాసిస్, చాగస్ వంటి ప్రాణాంతక ఇన్‌ఫెక్షన్లు ఉన్నాయి. మలేరియాను అరికట్టడానికి రెండు నియంత్రణ పద్ధతులను సిఫార్సు చేస్తున్నాం.. మొదటిది పెస్టిసైట్ నెట్స్, రెండోది ఇంటి లోపల పురుగుల మందులను పిచికారీ చేయడం. పేదరికం కారణంగా దోమల ద్వారా సంక్రమించే వ్యాధులు ఎక్కువగా ఉన్నాయి.. పేద వర్గాల్లో మరణాల రేటు చాలా ఎక్కువ. ఈ వ్యాధుల నుంచి బయటపడిన వారు శాశ్వతంగా దివ్యాంగులు లేదా వికృతంగా మిగిలిపోతారు' అని డబ్ల్యుహెచ్ఒ నివేదికలో ఆందోళన వ్యక్తం చేసింది. 'ఐఆర్ఎస్ బహుళ వ్యాధులను సమర్థవంతంగా ప్రభావితం చేస్తుందని గుర్తించాం.. ప్రస్తుత మార్గదర్శకాల్లో మలేరియాతోపాటు దోమల ద్వారా సంక్రమించే ఇతర వ్యాధులను చేర్చాం.. ఇది ప్రపంచ వెక్టార్ కంట్రోల్ రెస్పాన్స్ 2017-2030కి అనుగుణంగా ఉంది.. ఇతర చర్యలతో కలిసి ప్రపంచవ్యాప్తంగా దోమల ద్వారా సంక్రమించే వ్యాధులను నియంత్రించడమే లక్ష్యంగా డబ్ల్యుహెచ్ఒ పనిచేస్తోంది' అని పేర్కొంది. దోమకాటు అనేక రకాల వ్యాధులకు కారణమవుతుంది. ముఖ్యంగా వర్షాకాలంలో దోమల నుంచి మరింత జాగ్రత్తగా ఉండాలి. పరిసరాలను శుభ్రంగాఉంచుకోవడం, ఇంట్లో లేదా మురుగు కాలువలో నీరు నిల్వ లేకుండా చూసుకోవడం వంటి చేయాలి. అయితే, దోమలకు సీజన్ అని కాకుండా ఎప్పుడూ ఉంటాయి.

## 563 గ్రూప్-1 పోస్టులకు నోటిఫికేషన్

### పాతది వెనక్కి.. కొత్తగా మళ్లీ జారీ
### మే, జూన్‌లో ప్రిలిమినరీ, సెప్టెంబర్- అక్టోబర్‌లో మెయిన్ పరీక్షలు
### గతంలో చేసినా మళ్లీ దరఖాస్తులివ్వాలి



**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని నిరుద్యోగులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో 563 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) కొత్తగా నోటిఫికేషన్‌ను జారీ చేసింది. పాతనోటిఫికేషన్‌ను రద్దు చేస్తున్నట్టు ప్రకటించిన గంటల వ్యవధిలోనే కొత్త నోటిఫికేషన్‌ను కమిషన్ సోమవారం సాయంత్రం జారీ చేసింది. గతంలో 560 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం 2022లో జారీ చేసిన నోటిఫికేషన్ నంబర్ 4/2022ను రద్దు చేస్తున్నట్టు టీఎస్‌పీఎస్‌సీ మధ్యాహ్నం ప్రకటించింది. అనంతరం 563 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం కొత్తగా నోటిఫికేషన్ నంబర్ 2/2024ను సాయంత్రమే జారీ చేసింది. గతంలో జారీ చేసిన గ్రూప్-1 నోటిఫికేషన్ ప్రిలిమినరీ పరీక్ష అనంతరం పేపర్ లీకేజీ కావడంతో మొదటిసారి రద్దు చేసిన విషయం తెలిసిందే. అనంతరం నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షలో టీఎస్‌పీఎస్‌సీ పరీక్షలసందర్భంగా అభ్యర్థుల నుంచి బయోమెట్రిక్ స్వీకరణలో లోపాలు చేసిందని పరీక్షను రద్దు చేయాలని కొందరు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించడంతో పరీక్షను రద్దు చేయాలని సింగిల్ బెంచ్ తీర్పునిచ్చింది. సింగిల్ బెంచ్ తీర్పును కమిషన్ డివిజన్ బెంచ్‌లో సవాలు చేయగా.. డివిజన్ బెంచ్ కూడా సింగిల్ జడ్జి తీర్పును సమర్థించింది. తరువాత టీఎస్‌పీఎస్‌సీ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలుచేసింది. ఈ రోజు జరిగిన విచారణలో తాము పరీక్షను రద్దు చేస్తున్నామని కమిషన్ కోర్టుకు తెలపడంతో కేసును కొట్టేశారు. దీంతో పాతగ్రూప్-1 నోటిఫికేషన్‌ను టీఎస్‌పీఎస్‌సీ రద్దు చేసింది. కొత్తగా 563 గ్రూప్-1 పోస్టులకు కొత్త నోటిఫికేషన్‌ను జారీ చేసింది. కొత్త నోటిఫికేషన్‌కి సంబంధించి దరఖాస్తులను ఈ నెల 23 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. మార్చి 14 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. గత నోటిఫికేషన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు తప్పకుండా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని నోటిఫికేషన్‌లో కమిషన్ స్పష్టం చేసింది. అయితే గతంలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు కొత్తగా దరఖాస్తు చేసుకున్నప్పటికీ వారు ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ఫీజును రూ. 120గా ప్రకటించింది. ఇప్పటికే కమిషన్ వెబ్‌సైట్‌లో ఓటీఆర్ ఉన్న వారు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంది. ఓటీఆర్ లేని వారు ముందుగా తమ వివరాలను వన్ టైమ్ రిజిస్ట్రేషన్(ఓటీఆర్) ద్వారా కమిషన్ వెబ్‌సైట్‌లో >>2



మూసీ ప్రక్షాళనపై అధికారులతో సమీక్ష చేస్తున్న సిఎం రేవంత్

## మూసీని బాగు చేద్దాం
### పనులు త్వరగా మొదలు పెట్టండి
### హెచ్‌ఎండిఎ కార్యాలయానికి వెళ్లి అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి19:** నగరంలోని మూసీనది అభివృద్ధి ప్రక్రియను వీలైనంత త్వరగా ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మూసీలో మురుగు నీటిని ముందుగా శుద్ధిచేయాలని సిఎం సూచించారు. నగరంలోని చారిత్రక కట్టడాలను కలుపుతూ ఉండేలా మూసీ అభివృద్ధికి ప్రణాళిక చేయాలని తెలిపారు. మూసీ ప్రక్షాళన,పరివాహక అభివృద్ధిపై నానక్‌రాంగూడలోని హెచ్‌ఎండీఏ కార్యాలయంలో సిఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. మూసీ సరిహద్దులు,ఇతర వివరాలతో కూడిన పటాలను అధికారులు సిఎంకు వివరించారు. అధికారులు పని విభజన చేసుకొని మూసీ పరీవాహక అభివృద్ధి చర్యలు వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.సమీక్షలో హెచ్‌ఎండిఏ ఉన్నతాధికారులు దానకిశోర్,ఆమ్రపాలి తదితరులు పాల్గొన్నారు. ఇటీవల రాష్ట్ర బడ్జెట్‌లో శాఖల వారీగా కేటాయింపులు జరిపిన ప్రభుత్వం మూసీ ప్రాజెక్టుకు రూ.1000కోట్లు కేటాయించింది.మూసీ పరివాహక ప్రాంతాన్ని ఉపాధి కల్పన జోన్‌గా మార్చేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. >>2

## కెసిఆర్ ఢిల్లీ టూర్!
### ఓటమి తర్వాత తొలిసారి ఈవారంలోనే..
### విషయం సస్పెన్స్!



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి19:** బిఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు త్వరలో ఢిల్లీ వెళ్లనున్నారు. ఈ వారంలోనే ఆయన హస్తిన టూర్ ఉంటుందని పార్టీ శ్రేణులు చెబుతున్నారు. కాగా, ఎన్నికల తర్వాత మొదటిసారి ఢిల్లీకి వెళ్తున్నారు.ఆయన మూడు నెలల సమయం తర్వాత ఢిల్లీకి వెళ్తున్నారు. ఎన్నికలు జరిగిన తర్వాత కెసిఆర్ ఇంట్లో జారి పడటంతో తుంటి విరిగిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. కొన్ని రోజులపాటు విశ్రాంతి తీసుకున్న కెసిఆర్.. ఇప్పుడిప్పుడే కోలుకుని నడవగలుగుతున్నారు. అంతే కాకుండా మొన్న >>2

## జిహెచ్‌ఎంసి బడ్జెట్ రూ,8,437 కోట్లు
### నేడు ఆమోదించనున్న కార్పొరేటర్లు

7లో




సోమవారం హైదరాబాద్‌లో చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రచార రథాలను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

## కేంద్రంలో బిజెపికి మళ్లీ అధికారం పక్కా
### రాష్ట్రంలో మెజారిటీ ఎంపీ స్థానాలు కైవసం
### ప్రచార రథాలను ప్రారంభించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (చార్మినార్), ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి రావటం ఖాయమని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు,కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు.ఆ విజయంలో తెలంగాణ ప్రజలు కూడ భాగ స్వాములు కాబోతున్నారని,ప్రధాన మంత్రిగా నరేంద్ర మోదీ మూడవ సారి విజయం సాధించబోతున్నారని ఆయన తెలిపారు.హైదరాబాద్ పార్లమెంట్ స్థానంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో మెజారిటీ ఎంపి స్థానాలను బిజెపి ఎన్నికల్లో కైవసం చేసుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి మందిరంలో మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వ హించిన అనంతరం రేపటి నుంచి ప్రారంభమయ్యే ప్రచార రథాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నియోజ కవర్గాలలో రేపటి నుంచి మార్చినెల 2వతేదీ వరకు ప్రచారరథ యాత్రలు జరుగనున్నాయని, >>2

## 'నామినేటెడ్' తాయిలాలు రెడీ!
### లోక్‌సభ అభ్యర్థులుగా ఎంపిక కాని వారికి వడ్డన
### అధిష్ఠానంతో సంప్రదింపుల కోసం ఢిల్లీ వెళ్లిన సిఎం రేవంత్



**హైదరాబాద్, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:** లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక జరిగే కంటే ముందు నామినేటెడ్ పోస్టులు ఇచ్చి ఎంపి టికెట్ కోరేవారికి ప్రత్యామ్నాయ పదవులు కేటాయించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ వ్యూహ్యరచన చేస్తున్నది. వెనుకబడిన తరగతలు వారు గత అసెంబ్లీ ఎన్నికలలో ఉదయపూర్ డిక్లరేషన్ అమలు చేయాలని ప్రతి పార్లమెంట్ సెగ్మెంట్‌లో రెండు బిసిలకు కేటాయించాలని బలంగా గొంతు వినిపించారు. గెలుపు ప్రాధనాత్యగానే అభ్యర్థుల ఎంపిక చేస్తామని అవసరమైతే నామినేటెడ్ పోస్టులు ఇస్తామని అప్పట్లో బిసిలను బుజ్జగించారు. ఇప్పుడు కూడా గెలుపు ప్రాధాన్యతగా అభ్యర్థుల ఎంపిక చేయాలనే కఠిన నిర్ణయంతో తెలంగాణ కాంగ్రెస్ కమిటి ఉంది.14 ఎంపి స్థానాలు గెలుచుకోవాలనే సమరోత్సహం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రదర్శిస్తున్నారు.ప్రస్తుతం పార్లమెంట్ స్థానాలలో కనీసం నాలుగు బిసిలకు ఇవ్వాలని వెనుకబడి గొంతు బలంగా వినిపిస్తున్నది. ఆర్అండ్‌బి మంత్రి కనీసం రెండు ఎంపి స్థానాలు బిసిలకు కేటాయించాలని వెనుకబడి తరగతుల సామాజికవర్గం తరుపున వకాల్తా పుచ్చుకొని మాట్లాడుతున్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకొని రావడానికి గెలుపు గీటురాయిగా అభ్యర్థులను బరిలో నిలుపాలని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిడివాదంతో వున్నారు. కాంగ్రెస్ సంస్థాగతం అన్ని వర్గాలకు అవకాశాలు కల్పిస్తుందనే సంకేతం పంపడానికి లోక్‌సభ ఎన్నికల ముందు నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాలని భావిస్తున్నది. ముఖ్యంగా కెబినెట్ ర్యాంకుతో కూడిన కార్పొరేషన్ చైర్మన్ పదవులు భర్తీ చేసి లోక్‌సభ ఆశావాహుల జాబితాను కుదించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ఉన్నారు. ఈ క్రమంలోనే పిసిసి ఛీఫ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం మధ్యాహ్నం ఢిల్లీకి వెళ్ళారు. ఆయనతో పాటు డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క కూడా ఢిల్లీకి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుడి వివాహావేడుకలో పాల్గొనడానికి ఆయన ఢిల్లీకి వెళ్ళినప్పటికీ కాంగ్రెస్ అధిష్ఠానంతో భేటి అవుతున్నారు. ముఖ్యంగా లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక, నామినేటెడ్ పోస్టుల భర్తీ, కేబినిట్‌లో వున్న ఆరు ఖాళీల భర్తీ అంశం ఆయన హైకమాండ్‌తో చర్చించే అవకాశం ఉంది. లోక్‌సభకు తర్వరలో జరగబోయే ఎన్నికల సందర్భంగా 17 పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి పోటీ చేయాలనుకొనే 309మంది ఔత్సాహిక అభ్యర్థుల నుంచి కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే >>2

## జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం
### ముగ్గురి మృతి

**అల్లాదుర్గం, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:** జాతీయ రహదారి 161పై సోమవారం రాత్రి 8 గంటలకు పెద్దాపూర్ ఫ్లైఓవర్‌పై జరిగిన ఘోర ప్రమాదంలో ముగ్గురు యవకులు అక్కడికక్కడే మరణించారు. పెద్ద శంకరంపేట నుండి హైదరబాద్‌కు వెళ్ళు కారు పెద్దపూర్ ఫ్లైఓవర్‌పై రాంగ్ రూట్లో వస్తున్న బైకును ఢీ కోట్టడంతో ఈ ప్రమాదంజరిగింది. బైక్‌పై ప్రయాణిస్తున్న నలుగురిలో ముగ్గురు ఘటన స్థలిలో మరణించగా ఒకరిని >>2



ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళన చేస్తున్న రైతులు

## తేలని చర్చలు
### నాలుగో విడత కూడా విఫలమన్న రైతు సంఘాలు
### భవిష్యత్ కార్యాచరణ దిశగా నేతలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** దేశ రాజధాని ఢిల్లీ కేంద్రంగా కొనసాగుతున్న రైతుల ఆందోళన సమసిపోవడం లేదు. అదే ప్రతిష్టంభన కొనసాగుతోంది. రైతు సంఘాలు బెట్టువీడకపోవడం, కేంద్ర ప్రభుత్వ దూతలు సమయం కోరండతో చర్చలు మళ్లీ మొదటికొచ్చాయి. ఈ నేపత్యంలో నాలుగోసారి చర్చలుకూడా సఫలం కాలేదు.ఇప్పటికే మూడు దఫాలుగా జరిగిన చర్చల్లో పురోగతి లేకపోగా తాజాగా సోమవారం జరిగిన చర్చల్లో కూడా >>2




## 'బుంగ'లతో బేజారు?
### ఆందోళన కలిగిస్తున్న 'అన్నారం' లీకేజీ
### నిర్లక్ష్యంతో ఉన్న ఎల్ అండ్ టి సంస్థపై బిగుసుకుంటున్న ఉచ్చు
### మేడిగడ్డకు రిపేర్లలో తాత్సారం
### ప్రాణహిత నీటితో ఏడోబ్లాక్ పియర్స్ చుట్టూ నీరు
### ఎన్‌డిఎస్ఎ అధికారులు నేడు సరస్వతి బ్యారేజి సందర్శన

**హైదరాబాద్,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:** కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని అన్నారం బ్యారేజిలో గోదావరి నీటి ప్రవాహంను నిలిపి ఉంచే సెకాంట్ ఫైల్స్ తనిఖీకి ఇసకమేటలు ఆటంకపరుస్తున్నాయి. అన్నారం బ్యారేజికి తాజాగా బుంగపడటంతో జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ అన్నారం బ్యారేజి నుంచి నీటిని పూర్తిగా వదిలేయాలని నీటి పారుదలశాఖ అధికారులను ఆదేశించింది. అన్నారంలోని సరస్వతి బ్యారేజిలో నిల్వ ఉన్న 2.5 టిఎంసిల నీరుతో పాటు గోదావరి ప్రాణహిత నుంచి వస్తున్న 4566 క్యూసెక్కుల ప్రవాహంలో దిగువకు 3941 >>2

# ముగిసిన హైదరాబాద్ బుక్‌ఫెయిర్

## భవిష్యత్‌లో మరింత విజయవంతానికి సహకరిస్తాం

## మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్ (ముషీరాబాద్), ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** 35 సంవత్సరాలుగా విజయవంతంగా కొనసాగుతున్న హైదరాబాద్ బుక్ ఫెయిర్ భవిష్యత్తులో మరింత విజయవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం తరఫున సహకారం అందిస్తామని బీసీ వెల్ఫేర్ మరియు రావాణా శాఖామంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న 36వ హైదరాబాద్ జాతీయ పుస్తక ప్రదర్శన ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గత పది సంవత్సరాలుగా బుక్ ఫెయిర్ నిర్వహణ, మార్పులపై ముద్రించిన పుస్తకాన్ని మంత్రి ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ బుక్‌ఫెయిర్ నిర్వాహకుల విజ్ఞప్తి మేరకు ఈ ప్రాంగణంలో శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణానికై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రం నుండి విడిపోయి, గత పది సంవత్సరాలుగా నిర్వహిస్తున్న బుక్‌ఫెయిర్‌లో గత ప్రభుత్వం అన్ని వసతులు కల్పించిందని తాము భావించామని, కానీ ఇక్కడ సమస్యలు ఏవీ గత ప్రభుత్వం పరిష్కరించలేదని అర్థమయిందన్నారు. తప్పకుండా తమ ప్రభుత్వం బుక్‌ఫెయిర్ నిర్వహణలో ఉన్న సమస్యలన్నీ పరిష్కరించేందుకు చర్యలు చేపడుతుందని హామీ ఇచ్చారు. మనుషులలో విభిన్న మనస్థాలు ఉండటం వల్ల ఒక్కొక్కరికీ ఒక్కో రంగం మీద ఆసక్తి ఉంటుందని, అదే విధంగా విభిన్నమైన పాఠకులను ఆకర్షిస్తూ అనేక రకాలైన పుస్తకాలు ఒకే ప్రాంగణంలో అందుబాటులో ఉంచటం అభినందనీయమని కొనియాడారు. తల్లి తండ్రులు పిల్లలకు పుస్తకాలు చదవటం చిన్నతనం నుండే అలవాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ రమా మెల్కోటే, కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత కే.శివారెడ్డి, ఓయూ వైస్ ఛాన్సలర్ రవీందర్, బుక్‌ఫెయిర్ అధ్యక్ష కార్యదర్శులు జూలూరు గౌరీశంకర్, ఆర్.వాసు, ఉపాధ్యక్షులు చంద్రమోహన్, వ్యవస్థాపక సభ్యులు రాజేశ్వరరావు, నారాయణరెడ్డి, సాంస్కృతిక శాఖ కార్యదర్శి మామిడి హరికృష్ణ, గద్దర్ కుమారుడు సూర్యం, ట్రాన్స్ జెండర్ రచన తదితరులు పాల్గొన్నారు.

# జాతర పనుల్లో అశ్రద్ధ వద్దు

## అధికారులను ఆదేశించిన మంత్రి పొంగులేటి

## మేడారంలో కలెక్టర్‌తో కలిసి పనుల సమీక్ష

## గత సమస్యలతో పోల్చితే ఈసారి బాగుంటుందని సంతృప్తి

**మేడారం, ప్రభాతవార్త :** జాతర పనుల్లో అజాగ్రత్తగా వ్యవహరిస్తే బాధ్యులు మీరే అవుతారు.. పనుల్లో కొంచెం లోటుపాట్లు జరిగినా సరిదిద్దుకోవాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మేడారాన్ని సందర్శించి కలెక్టర్ అధ్యక్షతన సమీక్షలు నిర్వహించారు. మొదటగా 9 శాఖల అధికారులు ప్రభుత్వం ఇచ్చిన నిధులతో చేపట్టి పూర్తి చేసిన పనులను తెలపాలని అధికారులను ఆదేశించారు. నీటి పారుదల శాఖ, ఆర్టీసీ చేపట్టిన పనులు పూర్తి అయ్యాయని, దేవతలు గద్దెలకు చేరిన మొదటి రోజు భక్తులకు తిరుగు ప్రయాణంలో బాగా కష్టంగా ఉంటుందని, వరంగల్ ఆర్ఎం శ్రీలత అన్నారు. పోలీసుల సహకారం ముఖ్యంగా ఉంటుందని అన్నారు. ఆ తరువాత నీటిపారుదల శాఖ అధికారులు మాటాడుతూ జంపన్నవాగులో రూ.6.15 కోట్లతో ఇసుక చదును చేపట్టామని అన్నారు. గతంలో కంటే ఈ సారి ఎందుకు నిధులను తగ్గించారని అధికారులను పొంగులేటి ప్రశ్నించారు. గతంలో అడ్డ గోలుగా పనులు చేసి చేతులు దులిపారు. ఈ సారి కూడా కొంచెం అంతా అదే దారిలో పనులు జరిగాయని అన్నారు. ఆ విషయాన్ని దృష్టికి రావడంతో ప్రభుత్వం ముందే జాగ్రత్త పడిందని అన్నారు.

**ఆ మూడు శాఖల అధికారులు సమర్థంగా పనిచేయాలి**

జాతర పనుల్లో భాగంగా 9 శాఖల్లోను ఆ మూడు శాఖల అధికారులు చేపట్టిన పనలను సమావేశం దృష్టికి తెచ్చారు. ఈ విషయాన్ని బట్టి చూస్తే మొదటి నుండి నిర్లక్ష్యంగానే ఉన్నారు. శిశు సంక్షేమం, పీఆర్ శాఖల మంత్రి సీతక్క పదే పదే చెప్తున్నారు. పనులు తొందరగా పూర్తి చేసినప్పటికి నిర్లక్ష్య భావం కనిపిస్తుందని అసంతృప్తిని వ్యక్తం చేశారు. పోలీసు శాఖ అప్రమత్తమై అందరిని సమన్వయ పరచాలని సూచించారు. భక్తులు తిరుగు ప్రయాణంలో ముఖ్య భూమిక పోషించేది పోలీసు అధికారులే అయినందున చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. మహాజాతర సమీపిస్తున్నందున రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మొదటిసారి అని అన్నారు. ఈ క్రమంలో నిధుల జాప్యంలో లేకుండా శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పట్టుబడి సీఎం దృష్టికి తీసుకుని వెళ్లి ముందస్తు గానే నిధులు విడుదల చేయించిందని అన్నారు. అందువల్ల పనులు పూర్తి చేసేందుకు నిధుల కొరత లేకపోవడం మూలంగా పనులను తొందరగానే పూర్తి అయ్యేందుకు దారులు సుమగయం అయ్యాయని అన్నారు.

**అడవి దారుల ద్వారా భక్తులకు వెసులుబాటు ఉండాలి**

మహాజాతరకు దూర ప్రాంతాల నుండి వచ్చే పల్లె గ్రామాల ప్రజలు ఎడ్లబండ్ల ద్వారా వస్తున్నారు. పొరుగు రాష్ట్రాలు, పొరుగు జిల్లాల భక్తులు భూపాలపల్లి నుండి కాల్వపల్లి ద్వారా మరొక రోడ్డు అయిన బయ్యక్కపేట ద్వారా గోదావరి వైపున తుపాకులగూడెం మీదుగా ఊరట్టం చేరుకుంటారు. వీళ్ళంతా మేడారం వచ్చి దేవతల దర్శనానికి రెండు రోజుల పాటు జాతరలో విడిది చేస్తారు. అందు వలన అటవీ శాఖ అధికారులు రోడ్డు మార్గాలను సంబంధిత శాఖ అధికారులు అభివృద్ధి చేయడంలో ఆటంకం లేకుండా వెసులు బాటు కల్పించాలని అన్నారు.



శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రులు సీతక్క, పొంగులేటి తదితరులు

**సమన్వయం అవసరం: మంత్రి సీతక్క**

మంచిగా పనులుచేసి మంచి పేరు తెచ్చుకోవాలని రాష్ట్ర శిశు సంక్షేమం, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క అన్నారు. సమాం శాలకు రావడం కాదు.. సౌకర్యాలను చూసుకోవడం నేర్చుకోండి, ఇప్పటికి పలు దఫాలుగా సమావేశాలు నిర్వహించి నయానబయాన పనులు జాగ్రత్త అని చెప్పాం. భక్తులకు ఏ లోటు రాకుండా చూడాలి. ఇంకా రెండు రోజులే మిగిలి ఉన్నందున పోలీసు శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ అధికారులు పనులపై శ్రద్ధ పెట్టి దగ్గరుండాలని అన్నారు. ఈ మూడు రోజులే ముఖ్యమని తెలిపారు. జాగ్రత్తగా ఉండాలన్నారు.

**చిలకలగుట్టకు దారి పనులు ప్రారంభం!**

సమ్మక్క దేవత కొలువు దీరిన చిలకలగుట్టకు పిచ్చిచెట్లు మొలిచి దారి మూసుకుపోయింది. ఈ క్రమంలో సమ్మక్క దేవత ఆగమనానికి సమయం ఆసన్నమైంది. ఎండోమెంట్ అధికారులకు దారి మరమ్మత్తుల చేయించాలని పూజారులు పదే పదే చెప్తున్నారు. అయినప్పటికి నిర్లక్ష్య బావంతో ఉన్నారు. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోగా రెండు రోజుల క్రితం సమ్మక్క ప్రధాన పూజారులను ఎండోమెంట్ ఈవోను వెంట తీసుకుని చిలకలగుట్టను సందర్శించారు. దారి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

# మెజారిటీ స్థానాలు గెలవడమే లక్ష్యం

## దేశ ప్రజలు నరేంద్రమోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు

## ఇండియా కూటమి బద్ధలైంది: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి





సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మెజారిటీ స్థానాలను గెలవడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా జనసందేశ్ డిజటల్ పత్రికను ప్రారంభించారు. అనంతరం మంగళవారం నుంచి ప్రారంభం కాబోయే విజయ సంకల్పయాత్రకు సంబంధించిన పోస్టర్, పాటలను విడుదల చేశారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి తన అనుచరులతో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఇండియా కూటమి టెంట్లు కూలిపోతున్నాయని, కూటమి బద్దలైందన్నారు. దేశ ప్రజలంతా ఏకమై నరేంద్రమోడి నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. పార్టీ రాష్ట్ర నాయకత్వం మొత్తం అన్ని యాత్రలలో పాల్గొంటారన్నారు. ఈ యాత్ర బిజెపి పార్టీ నాయకత్వంలో కమలం పువ్వు జెండాకింద జరుగుతున్న యాత్ర అన్నారు. బిజెపి సంకల్పయాత్ర మంగళవారం ప్రారంభమై, మార్చి 2వ తేది వరకుకొనసాగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 5 విభాగాలుగా జరుగుతుందన్నారు.

సమ్మక్కసారక్క జాతర సందర్భంగా వరంగల్ వైపు జరిగే యాత్ర మూడు రోజుల ఆలస్యంగా ప్రారంభం అవుతుందన్నారు. రేపటి నుంచి నాలుగు యాత్రలు కొనసాగుతాయన్నారు. 21 అసెంబ్లీ నియోజకవర్గాలలో 1440 కిలోమీటర్ల మేర యాత్ర కొనసాగుతుందన్నారు. ఫిబ్రవరి 20న ప్రారంభమ్యే విజయసంకల్ప యాత్రకు పార్టీ జాతీయ నేతలు హాజరవుతారన్నారు అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ బాసర యాత్రను, వికారాబాద్ జిల్లా తాండూరులో ప్రారంభమయ్యే రాజరాజేశ్వర యాత్రను కేంద్ర మంత్రి బిఎల్ వర్మ, యాదాద్రి టెంపుల్ యాత్రను గోవా ముఖ్యమంత్రి డా.ప్రమోద్ సావంత్, కృష్ణా గ్రామంలో ప్రారంభమయ్యే యాత్రను పురుషోత్తం రూపాల ప్రారంభిస్తారన్నారు. ఐదు యాత్రలు 5500 కిలోమీటర్ల ఉంటుందని, 17 పార్లమెంటు నియోజకవర్గాల ప్రజలను కలుస్తారన్నారు. 119 నియోజకవర్గాలో 114 నియోజవర్గాల యాత్ర వెళ్తుందన్నారు మొత్తం ఐదు యాత్రలలో 106 సమావేశాలు, 102 రోడ్ షోలు, 180 రిసెప్షన్, 79 ఈవెంట్స్ ఉంటాయన్నారు. మార్చి 2వ తేది యాత్రలు పూర్తవుతాయన్నారు. నరేంద్రమోడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చేపట్టిన దేశంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలు, సంస్కరణలు, తీసుకున్న నిర్ణయాలు, దేశ గౌరవాన్ని ఇనుమడింపచేసిన కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తామన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికలు జాతీయ స్థాయి ఎన్నికలు, ఎవరు ప్రధానిగా ఉంటే ప్రజలకు మేలు జరుగుతుందో నిర్ణయించే ఎన్నికలు అన్నారు. రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తం అన్నారు. నరేంద్రమోడి ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలకు వివరిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు లబ్దిపొందుతున్న వారందరిని కలుస్తాం అన్నారు. నరేంద్రమోడి పాలనలో ఉగ్రవాదాన్ని అణచివేశారన్నారు. దేశంలో 543 పార్లమెంటు స్థానాల్లో 370సీట్లకు పైగా గెలవడమే లక్ష్యంగా ప్రచారాన్ని ప్రారంభిస్తున్నామన్నారు.

# స్పోర్ట్స్ స్కూల్ మాజీ ఓఎస్డీ హరికృష్ణపై సస్పెన్షన్ ఎత్తివేత: హైకోర్టు

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** లైంగిక వేధింపుల ఆరోపణలపై సస్పెన్షకు గురైన హకీంపేటలోని స్పోర్ట్స్ స్కూల్ మాజీ ఓఎస్టి హరికృష్ణకు హైకోర్టులో ఊరట లభించింది. ఆయనపై వేసిన సస్పెన్షన్ వేటును ఎతి వేయాలని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. తనకు జారీ చేసిన సస్పెన్షన్ ఉత్తర్వులను కొట్టి వేయాలని అభ్యర్థిస్తూ హరికృష్ణ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు సోమవారం విచారించింది.

ప్రభుత్వం, హరికృష్ణ తరపు న్యాయవాదుల వాదనలు విన్న న్యాయమూర్తి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. హరికృష్ణపై ఎలాంటి ఆధారాలు లేకుండా లైంగిక ఆరోప ణలపై కేసు నమోదు చేశారని, సస్పెన్షన్‌కు సంబంధించిన ఆధారాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ కూడా సమర్పించలేదని హరికృష్ణ న్యాయవాది కోర్టుకు నివేదించారు.

# ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కారు బోల్తా

## స్వల్పగాయాలు, చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలింపు



బోల్తాపడిన కారు, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ప్రభుత్వ విప్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం అంబారిపేట హైవే రోడ్డు వద్ద ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ వాహనం బోల్తా పడడంతో స్వల్ప గాయాలు అయ్యాయి. ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ సోమవారం ఉదయం హైదరాబాద్ నుండి ధర్మపురికి బయలు దేరారు.మార్గమధ్యం ఎండపల్లి మండలం అంబారిపేట వద్ద ఎదురుగా వస్తున్న లారీని డ్రైవర్ తప్పించపోవడంతో అదుపు తప్పి పక్కనే ఉన్న చెట్టుకు ఢీకొని బోల్తా పడ్డది కారులో ప్రయాణిస్తున్న లక్ష్మణ్‌కుమార్‌తో పాటు మిగతా సిబ్బందికి స్వల్ప గాయాలు అయ్యా యి. గాయపడిన వారిని కరీంనగర్ అపోలో రిచ్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.లక్ష్మణ్ కుమార్‌కు అన్ని రకాల పరీక్షలు నిర్వహించగా ఆయన ఆరోగ్యం బాగానే ఉందని వైద్యులు తెలిపారు.కాంగ్రెస్‌పార్టీ నాయకులు,అధికారులు వెల్గటూర్ ఎస్సైతోపాటు పలువురు అపోలో ఆసుపత్రికి వద్దకు చేరుకున్నారు.మెరుగైన చికిత్స నిమిత్తం లక్ష్మణ్‌కుమార్‌ను హైదరాబాద్‌కు తరలించారు.

# శివబాలకృష్ణ గోల్‌మాల్ వ్యవహారం.. ముగ్గురు బినామీల విచారణ పూర్తి

## తదుపరి విచారణ ఐఎఎస్ అధికారి అరవింద్?

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులో అరెస్టయిన హెచ్ఎండిఎ మాజీ అధికారి శివబాలకృష్ణ ఎపిసోడ్‌లో అతని బినా మీలుగా వున్న ముగ్గురి విచారణను ఎసిపి పూర్తి చేసింది. శివబాలకృష్ణకు బినామీలుగా వ్యవహరించిన అతని మేనల్లుడు భరత్‌తో పాటు సన్నిహితులు సత్యనారాయణ, భరణిలకు ఎసిబి అధికారులు వారం రోజుల క్రితం నోటీసులు జారీ చేయడం తెలిసిందే. వీరిని మూడు రోజుల క్రితం దాదాపు 25 గంటల పాటు విచారించిన ఎసిబి అధికారులు శివబాలకృష్ణ గోల్‌మాల్ వ్యవహారానికి సంబంధించి అనేక విషయాలను వెలికితీశారు. శివబాలకృష్ణ గోల్‌మాల్ వ్యవహారంలో వెలుగుచూసిన 250 కోట్ల రూపాయలకు పైగా అక్ర మాస్తుల కేసులో బినామీల పాత్ర కీలకంగా వుండడం తెలిసిందే.

శివబాలకృష్ణ అక్రమాస్తుల్లో ఎక్కువ భాగం కుటుంబ సభ్యులు, సన్నిహితులై న బినామీల పేరిట వుండడం విదితమే. ఇందులో స్థిర చరాస్తులతో పాటు బంగారు, వెండి, వజ్రాల నగలు కూడా వున్నాయి. ఈ నేపథ్యంలో ఎసిబి అధికారులు మొ దటి దఫాగా ముగ్గురిని సుదీర్ఘంగా విచారించారు. శివబాలకృష్ణకు జనగాం, యాదాద్రిలో వంద ఎకరాలకు పైగా విలువైన భూములను శివబాలకృష్ణ ఖరీదు చేసినట్లు ఎ సిబి తేల్చింది. కాగా శివబాలకృష్ణ వ్యవహారంలో అతని బినామీ ఆస్తులను ఇతరులకు విక్రయించడం లేదా బదలాయించడానికి సంబంధించిన ఎలాంటి లావాదేవీలు సా గకుండా చూసేందుకు ఎసిబి అధికారులు రిజిస్ట్రేషన్ శాఖతో పాటు యాదాద్రి, జనగాం, కలెక్టర్లకు లేఖలు కూడా రాశారు. ఇక శివబాలకృష్ణ గోల్‌మాల్ వ్యవహారంలో రె ండవ దఫాగా హెచ్ఎండిఎ అప్పటి కమిషనర్ అరవింద్ కుమార్‌ను ఎసిబి అధికారులు విచారించనున్నారని తెలిసింది.

సిఆర్‌పిసి 161 కింద నోటీసులు జారీచేసి విచార ణ చేయనున్నట్లు సమాచారం. దీనిపై ఇప్పటికే ఎసిబి అధికారులు సర్కారు నుంచి అనుమతులు పొందారని తెలిసింది. శివబాలకృష్ణ కస్టడీ విచారణలో ఐఎఎస్ అధికా రి అరవింద్ పేరు వెలుగు చూడడంతో ఆయనను విచారించేందుకు ఎసిబి రెడీ అవుతోంది.

# లాంగ్ డ్రైవ్ పేరిట దాడులు

## కంపెనీ నిర్వాకుడిపై కేసు నమోదు

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** లాంగ్ డ్రైవ్ పేరిట కంపెనీ ఏర్పాటు చేసి యువతీ యువకులపై చిత్రహింసలకు పాల్పడిన కంపెనీ యాజమానిపై పోలీసులు కేసు నమోదు చేశారు. లాంగ్ డ్రైవ్ కంపెనీ పేరుతో 20మంది యువతీ యువకులను గదిలో బంధించి 8మంది నిందితులు దాడులకు పాల్పడ్డట్లుగా పోలీసులు గుర్తించారు. బాధితుల ఫిర్యాదు మేరకు ప్రధాన నిందితుడు హరిదీప్‌రెడ్డి, మరి కొందరు అతని అనుయచరులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేశారు. లాంగ్ డ్రైవ్ మానేసి మరో చోట చేరినందుకు దాడులకు పాల్పడ్డారు. నిందితుల్లో 8మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పరారీలో ఉన్న ప్రధాన నిందితుడి కోసం గాలిస్తున్నారు.

# గురుకుల ఉపాధ్యాయుల బదలీలు

## 317 జిఒ అమలుపై పిటిషనర్లకు ఊరట.. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 19 , ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (టిఎస్‌డబ్ల్యుఆర్‌ఇఐఎస్ ) లో జీవో 317 ను నిలుపుదల చేయాలని దాఖలైన పిటిషన్‌పై హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. 88 మంది ఉపాధ్యాయులు పిటిషన్‌ను దాఖలు చేశారు. ప్రభుత్వం, పిటిషనర్ల వాదనలు విన్న న్యాయస్థానం పిటిషనర్లకు ఊరట లభించింది. వారిని జీవో 317 ప్రకారం బదలీ చేయవద్దని యధాతథస్థానాన్ని కొనసాగించాలని ఉత్తర్వులు ఇచ్చింది. అదే విధంగా మిగతా ఉపాధ్యాయులను జీవో ప్రకారమే బదలీ చేయవచ్చని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

# మధ్యప్రదేశ్‌లో అనుమానిత తట్టు కలకలం

## ఇద్దరు చిన్నారులు మృతి!

**భోపాల్, ఫిబ్రవరి 19:** మధ్యప్రదేశ్‌లోని మైహర్‌లో చిన్నారులను వింత వ్యాధి వెంటాడుతున్నది. జిల్లా ఆరోగ్యాధికారులు దీనిని తట్టుగా అనుమానిస్తున్నారు. ఈ వ్యాధితో ఇప్పటికే ఇద్దరు పిల్లలు మరణించగా మరో 17 మంది చిన్నారులు వ్యాధి బారినపడి చికిత్స పొందుతున్నారు. దీంతో జిల్లా అధికారులు ఎనిమిది గ్రామాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను మూడు రోజుల పాటు మూసివేసినట్లుగా ఆరోగ్యాధికారి తెలిపారు. వ్యాధి వ్యాప్తి చెందకుండా వైద్య బృందాన్ని నియమించి, తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఫిబ్రవరి 14,16 తేదీల్లో ఇద్దరు పిల్లలు అనుమానాస్పద తట్టుతో మరణించారు.

# సిఎం ఇంటికి 2008 డిఎస్సీ అభ్యర్థులు

## గత ప్రభుత్వంలో తమకు అన్యాయం జరిగిందని ఆవేదన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 19:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంటికి 2008 డిఎస్సీ-అభ్యర్థులు భారీగా సోమవారం ఉదయం చేరుకున్నారు. తమకు ఉద్యోగాలు ఇవ్వాలని వినతిపత్రం ఇచ్చేందుకు జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసం వద్దకు చేరుకున్నారు. తమకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. డిఎస్సీ నోటిఫికేషన్ ప్రకారం కామన్ మెరిట్‌లో ఎంపికై నష్టపోయిన బీఈడీ అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు. గత ప్రభుత్వం పదేండ్లు తమ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని వాపోయారు. ఆరు వారాల్లో పోస్టులను భర్తీ చేయాలని... గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆ సమయంలో సిఎం రేవంత్‌రెడ్డి అందుబాటులో లేకపోవడంతో సిఎం పర్సనల్ సెక్రటరీని 2008-డిఎస్సీ అభ్యర్థులు కలిశారు.

# జిహెచ్‌ఎంసి బడ్జెట్ రూ.8,437 కోట్లు

## నేడు ఆమోదించనున్న కార్పొరేటర్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 19:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను ప్రకటించింది. మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బడ్జెట్ ప్రతులను కార్పొరేటర్లకు అందజేశారు. గత ఆర్థిక సంవత్సరం రూ.6,224 కోట్లతో బడ్జెట్ ప్రతిపాదించగా, ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.8,437కోట్లు ఖరారు చేశారు.జిహెచ్ఎంసీ ఆర్థిక పరిస్థితిని, అప్పులను దృష్టిలో పెట్టుకుని గతేడాది కంటే ఈసారి అదనంగా రూ.2,213 కోట్లను పెంచారు. ఈసారి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రెవెన్యూ ఆదాయం రూ.5,938 కోట్లు కాగా, రెవెన్యూ వ్యయం రూ.3,458 కోట్లుగా ఉంటుందని జిహెచ్‌ఎంసీ స్పష్టం చేసింది. మూలధన రాబడులు రూ.1,999 కోట్లుగా ఉంటుందని తెలిపింది. మూలధన వ్యయాన్ని రూ.4,479 కోట్లుగా ఖరారు చేసింది. అంతేకాకుండా ఈసారి బడ్జెట్‌లో డబుల్‌బెడ్ రూంల ఇళ్ల కోసం హౌసింగ్ కార్పొరేషన్‌కు ప్రత్యేకంగా రూ.500 కోట్లు కేటాయించారు.

ప్రతిపాదిత బడ్జెట్‌లో ఫ్లఓవర్స్,స్కైవేలు,రోడ్ల అభివృద్ధి, రోడ్ల నిర్వహణ, అండర్‌పాసుల కోసం రూ.1640 కోట్లు కేటాయించారు. నాళాల అభివృద్ధి,నిర్వహణ కోసం రూ.380 కోట్లు కేటాయించారు. మార్కెట్లు,క్రీడా మైదానాలు, మహాప్రస్థానాలు, మరుగుదొడ్ల కోసం రూ.143 కోట్లు కేటాయించగా. జిహెచ్ఎంసీ పరిధిలో పచ్చదనం పెంపు కోసం ప్రత్యేకంగా గ్రీన్ బడ్జెట్ పేరుతో రూ.375 కోట్లను కేటాయించారు. పురాతన కట్టడాల పరిరక్షణ,నిర్వహణ కోసం రూ.80 కోట్లు,అన్నపూర్ణ 5 రూపాయల భోజనం క్యాంటీన్ల కోసం రూ.25 కోట్లు,వీధి దీపాల ఏర్పాటు కోసం రూ.255 కోట్లు కేటాయించినట్లు జిహెచ్‌ఎంసీ వెల్లడించింది. బడ్జెట్ విషయంలో జిహెచ్‌ఎంసీ చిత్తశుద్ధిగా వ్యవహరించడం లేదని పలువురు కార్పొరేటర్లు మండిపడ్డారు. బడ్జెట్ ప్రతుల్లో అసంపూర్తి వివరాలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్‌పై మంగళవారం మధ్యాహ్నాం కౌన్సిల్ సమావేశంలో చర్చించి బడ్జెట్‌కు ఆమోదం తెలుపనున్నారు. అనంతరం బడ్జెట్ ప్రతిపాదనలను జిహెచ్‌ఎంసీ రాష్ట్ర ప్రభుత్వానికి పంపనుంది. కొత్త ప్రభుత్వం పగ్గాలు చేపట్టాక ప్రవేశపెట్టిన తొలి వార్షిక బల్దియా బడ్జెట్ కావడంతో మరింత ఆసక్తిని నెలకొంది.

# మేరులను బిసి-ఎలోకి మార్చండి

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన మేరు యువజన సంఘం నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 19:** స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ల గడిచినా చేనేత కార్మికుల అనుబంధమైన మేరు దర్జీ కులస్తుల విషయంలో కేంద్ర చేనేత,జౌళి శాఖ ఉదాసీన వైఖరిని అవలంభిస్తుందని మేరు యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పోల్కం శ్రీనివాస్ మేరు,ప్రధాన కార్యదర్శి ఆదిమూలం శంకర్‌లు ఆరోపించారు. ఈ మేరకు రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేరు కుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మనిషి జీవితంలో కూడు,గుడ్డ,గూడు ఎంత ముఖ్యమో చేతి వృత్తులతోనూ మేరు(దర్జీ) వృత్తి అంటే ముఖ్యమైనదన్నారు. దర్జీ పని లేనిదే మానవుడికి మనుగడనే లేదన్నారు. ఇంత కీలకమైన వృత్తిలో పని చేస్తున్న తమ మేరు కులాన్ని బీసీ-ఏ కేటగిరిలో చేర్చాల్సిన అవసరం ఉందన్నారు.

# విద్యుత్ సరఫరాలో నిర్లక్ష్యం.. ఇద్దరు డిఇలపై వేటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 19:** విద్యుత్ సరఫరాలో నిర్లక్ష్యం వల్ల తెలంగాణలో ఇద్దరు డీఈలపై వేటు పడింది. హైదరాబాద్ గచ్చిబౌలి డీఈ గోపాలకృష్ణ,మిర్యాలగూడ డీఈ వెంకటేశ్వర్లు సస్పెన్షన్ అయ్యారు. కాగా, ఎల్‌సీలు తీసుకోవడం, నిరంతర విద్యుత్ సరఫరాలో గోపాలకృష్ణ నిర్లక్ష్యం బయటపడటంతో అతన్ని సస్పెండ్ చేశారు. ఐటీ పరిశ్రమలకు కేంద్రమైన గచ్చిబౌలి డీఈగా గోపాలకృష్ణ దీర్ఘకాలంగా కొనసాగుతున్నారు. అయితే ఆయనపై ఇంతకు ముందు కూడా ఫిర్యాదులు వచ్చినప్పటికీ ఎవరూ పట్టించుకోకపోవడంతో ఆయన అలానే కొనసాగాడు. కానీ ఈసారి మాత్రం ఆయన చర్యలను సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. మరోవైపు మిర్యాలగూడ డీఈ వెంకటేశ్వర్లు... వ్యవసాయ విద్యుత్ సరఫరా విషయంలో నిర్లక్ష్య పాత్ర వహించడంతో ఆయనకు వేటు తప్పలేదు. చేసిన నిర్లక్ష్యానికి తగిన మూల్యం చెల్లించుకున్నారు. మరోవైపు.... సైబర్ సిటీ,నల్లగొండ ఎస్ఈలకు కూడా అధికారులు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. దక్షిణ డిస్కం సిఎండీ ముష్రాఫ్ అలీపై కఠిన చర్యలు తీసుకోనుంది.

**ఎసిబికి చిక్కిన ప్రభుత్వ అధికారిణి**

రాష్ట్రంలో ప్రభుత్వ అధికారుల బాగోతాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఓ వైపు అవినీతి ఆనకొండ శివబాలకృష్ణ నిర్వాకాలు సంచలనం రేపుతుంటే, మరోవైపు ప్రభుత్వ అధికారులు చేతివాటాలు తెరపైకి వస్తున్నాయి. తాజాగా నిజామాబాద్‌లో పూర్తి చేసిన పనుల బిల్లులు మంజూరు చేసేందుకు రూ.84వేలు లంచం తీసుకుంటున్న అధికారిణిని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. లంచం తీసుకుంటూ ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ కె.జగజ్యోతి ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. నిజామాబాద్‌లోని పూర్తి చేసిన పనులకు బిల్లులు మంజూరు చేసేందుకు,గాజుల రామారాంలోని బాలల సంరక్షణ గృహ నిర్మాణ పనులు అప్పగించేందుకు కాంట్రాక్టర్ బోడుకం గంగాధర్ వద్ద జగజ్యోతి డబ్బులు డిమాండ్ చేసింది.

